
గద్వాల పట్టణంలో బైక్‌లతో ర్యాలీగా వెళ్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు

- కారెక్కిన డీకే అరుణ ముఖ్య అనుచరుడు
- ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన గడ్డం కృష్ణారెడ్డి
- సుమారు రెండువేల మందితో పట్టణంలో భారీ ర్యాలీ

# నడిగడ్డలో బీజేపీకి షాక్

గద్వాల, నవంబర్ 18 : జోగుళాంబ గద్వాల జిల్లాకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా వచ్చిన రోజే ఆ పార్టీకి భారీ షాక్ తగిలింది. డీకే అరుణ అనుచరుడిగా 20ఏండ్లకు పైగా ఆమె వెంట నడిచిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు గడ్డం కృష్ణారెడ్డి కమలాన్ని వీడి ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి సమక్షంలో కారెక్కారు. ఎమ్మెల్యే స్వయంగా కృష్ణారెడ్డి ఇంటికి వెళ్లి ఆహ్వానించగా ఆయన గులాబీ కండువా కప్పుకొన్నారు. అనంతరం ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ కేశవ్, కృష్ణారెడ్డి ప్రచార రథంపై పట్టణంలో రెండువేల కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే స్వగృహంలో గడ్డంతోపాటు ఆయన కుమారుడు, పుటాన్‌పల్లి సర్పంచ్ హర్షవర్ధన్‌రెడ్డితోపాటు అనుచరులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో పార్టీలతో సంబంధం లేకుండా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తుండడంతో ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు వివరించారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఓడిపోతామనే భయంతో బీఆర్ఎస్ నేతలపై ఇష్టారీతిగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో ప్రజలే వారికి తగిన బుద్ధి చెబుతారన్నారు. ప్రతిపక్షాల నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హితవు పలికారు. ఇతరులను తిడితే ఓట్లు పడతాయనేది కేవలం వారి భ్రమేనన్నారు. నిరంతరం తమకు అందుబాటులో ఉండే నాయకులనే ప్రజలు ఎన్నుకుంటారన్న విషయాన్ని వారు గ్రహించాలన్నారు. సంతకు వచ్చిన వాళ్లు సంత చేసుకొని వెళ్లి పోతారే తప్పా మార్కెట్‌లోనే ఉండరని, ఇది ప్రజలు గ్రహించాలన్నారు. పార్టీలో చేరిన వారికి సముచితస్థానం కల్పిస్తామన్నారు. అనంతరం కృష్ణారెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ద్వారానే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. 30న జరిగే కురుక్షేత్ర యుద్ధంలో గ్రామస్థాయి నుంచి కార్యకర్తలు బీఆర్ఎస్‌కు మద్దతుగా నిలిచి కృష్ణమోహన్‌రెడ్డి గెలుపునకు కృషి చేయాలన్నారు. బండ్ల నాయకత్వం గద్వాల ప్రజలకు అవసరమన్నారు. నడిగడ్డ ప్రజల చిరకాల వాంఛలైన మెడికల్ కళాశాల, గట్టు ఎత్తిపోతల పథకాలు సాధించారన్నారు. నడిగడ్డలో పదేండ్లుగా ఎలాంటి గొడవలు లేకుండా ప్రజలు ప్రశాంతంగా ఉన్నారని గుర్తు చేశారు. రాజకీయ పబ్బం గడుపు కోవడానికి కులం, మతం పేరుతో ఓట్లు అడగడానికి వచ్చే వారిని ఏం అభివృద్ధి చేస్తారో చెప్పాలని ప్రశ్నించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా ఇన్‌చార్జి రాకేశ్, గ్రంథాలయాల సంస్థ జిల్లా చైర్మన్ రామన్‌గౌడ్, నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, నాగర్‌దొడ్డి వెంకట్రాములు, రాధాకృష్ణారెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ గూటికి సోంపురం**

కేటీదొడ్డి, నవంబర్ 18 : కేటీదొడ్డి మండలం సోంపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులకు శుక్రవారం రాత్రి కాంగ్రెస్ నాయకులు వచ్చి బలవంతంగా పార్టీ కండువా కప్పి వెళ్లారు. ఇష్టం లేదని చెప్పిన వినకుండా కండువాలు కప్పడంతో వారంతా శనివారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో గులాబీ కండువాలు కప్పుకొని గులాబీ గూటికి చేరారు. బండ్ల గెలుపు కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కాగా ఇప్పటి వరకు ఈ గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి లీడర్ అంటూ లేరు. కార్యక్రమంలో సర్పంచ్ తిక్కన్న, బీఆర్ఎస్ మండల నాయకులు చక్రధర్‌రావు, ఖాసీం తదితరులు ఉన్నారు.


కృష్ణారెడ్డిని బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించిన అనంతరం మాట్లాడుతున్న ఎమ్మెల్యే

# సెక్టోరియల్ అధికారుల పాత్రే కీలకం

- అలంపూర్‌కు ఒకటి, గద్వాలకు రెండు బ్యాలెట్ యూనిట్లు
- అందుకనుగుణంగా ఏర్పాట్లు చేసుకోవాలి : కలెక్టర్ వల్లూరు క్రాంతి


అవగాహన కార్యక్రమానికి హాజరైన సెక్టోరియల్ అధికారులు, చిత్రంలో కలెక్టర్, అదనపు కలెక్టర్లు

గద్వాల, నవంబర్ 18 : ఎన్నికల విధుల్లో సెక్టోరియల్ అధికారులదే కీలక పాత్ర అని కలెక్టర్ క్రాంతి పేర్కొన్నారు. మాక్‌పోల్ నిర్వహణపై పూర్తి వారికి పూర్తి అవగాహన ఉండాలని ఆమె సూచించారు. శనివారం ఐడీవోసీ సమావేశ హాల్‌లో గద్వాల, అలంపూర్ నియోజకవర్గాల అసెంబ్లీ ఎన్నికల్లో పాల్గొనే సెక్టోరియల్ అధికారులకు బ్యాలెట్, కంట్రోల్ యూనిట్, వీవీప్యాట్లపై శిక్షణ, కమిషనింగ్, పీపీటీ ద్వారా అవగాహన కల్పించారు. మాక్‌పోల్ నిర్వహణలో ఎన్నికల నియమ నిబంధనలకు లోబడి విధులు నిర్వర్తించాలన్నారు. అలంపూర్ నియోజకవర్గంలో 31మంది సెక్టోరియల్ అధికారులు ఉంటారని, 13మంది అభ్యర్థులకు ఒకే బ్యాలెట్ యూనిట్ ఉంటుందని చెప్పారు. గద్వాల నియోజకవర్గంలో 35మంది సెక్టోరియల్ అధికారులను నియమించామని, 20మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున రెండు బ్యాలెట్ యూనిట్లు ఉంటాయన్నారు. అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. సీరియల్ నెంబర్‌ను చెక్ చేసుకొని అడ్రస్ ట్యాగ్స్ ముందే నింపుకోవాలన్నారు. బ్యాలెట్ యూనిట్ లోపల ఏం ఉందో ముందుగానే ఏజెంట్లకు చూయించాలన్నారు. ఫార్మాట్‌లో నోట్ చేసుకొని పీవో డైరీ రాసుకొని రిజిస్టర్‌లో రాయాలని చెప్పారు. వీవీ ప్యాట్‌లో స్లిప్స్ కరెక్ట్‌గా ఉండేటట్లు సరిచూసుకోవాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్రీనివాసులు, అపూర్వచౌహాన్, ఆర్డీవో చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# కారు గుర్తుకే మా ఓటు..

- తీర్మానం చేసిన పూజారితండా వాసులు
- గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రచారం

కేటీదొడ్డి, నవంబర్ 18 : మా మద్దతు బీఆర్ఎస్ పార్టీకే.. మా ఓటు కారు గుర్తుకేనంటూ పూజారితండావాసులు తీర్మానం చేసుకున్నారు. శనివారం సర్పంచ్ అంబిక మాట్లాడుతూ మా తండాకు గుర్తింపు తీసుకొచ్చిన కేసీఆర్ సారుకు అండగా ఉంటామన్నారు. తండాలోని అందరూ బీఆర్ఎస్‌కు మద్దతిస్తున్నట్లు ప్రకటించారు. మా తండాను మాకే అప్పజెప్పి పాలించుకోండని చెప్పిన కేసీఆరే తమ దేవుడని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు డైరెక్టర్ సురేశ్‌నాయక్, నాయకులు నర్సింహులునాయక్, అంజినాయక్, రమేశ్‌నాయక్, సూర్యానాయక్, వెంకటేశ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.


బీఆర్ఎస్‌కు మద్దతుగా గ్రామంలో ప్రచారం చేస్తున్న తండావాసులు

- వాళ్ల గ్యారెంటీలను ఎవరూ నమ్మరు
- ప్రతిపక్షాలను ప్రజలు విశ్వసించరు
- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
- గట్టు మండలంలో ఎన్నికల ప్రచారం

# కాంగ్రెస్ మ్యానిఫెస్టో బూటకం

గట్టు, నవంబర్ 18 : కాంగ్రెసోళ్లు ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో ఒటి బూటకమని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆ పార్టీ వచ్చేది లేదు.. ఆరు గ్యారెంటీలను ప్రజలు నమ్మరని ఆయన తేల్చి చెప్పారు. మండలంలోని పెంచికలపాడు, ఆరగిద్ద, తప్పెట్లమొర్సు, గొర్లఖాన్‌దొడ్డిలో శనివారం ఎన్నికల ప్రచారంలో పాల్గొనగా ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హస్తం పార్టీ వాళ్లు బూటకపు మ్యానిఫెస్టోను ప్రజల ముందుంచి అధికారం కోసం తాపత్రపడుతున్నారని, మరోసారి వారికి భంగపాటు తప్పదని జోస్యం చెప్పారు. ఎన్ని జిమ్మికులు చేసినా ప్రతిపక్షాలను ప్రజలు విశ్వసించరన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌కే ప్రజలు ఓటు వేస్తారని ధీమా వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడా లేని పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయన్నారు. కార్యక్రమంలో సర్పంచులు హనుమంతు, శశికళ, యోగేశ్వరి, కృష్ణయ్యగౌడ్, గ్రంథాలయాల సంస్థ జిల్లా చైర్మన్ రామన్‌గౌడ్, ఎంపీపీ విజయ్‌కుమార్, జెడ్పీటీసీ శ్యామల, వైస్‌ఎంపీపీ సుమతి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, సీనియర్ నాయకుడు నాగర్‌దొడ్డి వెంకట్రాములు, నాయకులు బస్వరాజు, తిమ్మప్ప, బజారి, రామునాయుడు, రామకృష్ణనాయుడు తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధికి పట్టం కట్టండి..**

గద్వాల రూరల్, నవంబర్ 18 : రాష్ట్రంలో అమలైన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. శనివారం గద్వాల మండలం అనంతపురం రైతువేదిక వద్ద ఎంపీపీ ప్రతాప్‌గౌడ్ అధ్యక్షతన మండల మహిళా ఆశీర్వాదసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందన్నారు. కులాల పేరుతో గ్రామాల్లో అలజడులు సృష్టించడానికి కొందదు వస్తున్నారని, వారితో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కారు గుర్తుకు ఓటువేసి నియోజవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. అందరికీ అందుబాటులో ఉండే ఎమ్మెల్యేను మరోసారి ఆశీర్వదించాలని బండ్ల సతీమణి జ్యోతి కోరారు. కార్యక్రమంలో వినియోగదారుల ఫోరం చైర్మెన్ గట్టు తిమ్మప్ప, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ సరోజమ్మ, జెడ్పీటీసీ పద్మ, శ్యామల, సుభాన్, బీఆర్ఎస్ నాయకులు వెంకట్రాములు, గడ్డం కృష్ణారెడ్డి, అన్ని గ్రామల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.


సభలో మాట్లాడుతున్న బండ్ల జ్యోతి


ఆశీర్వాద సభకు భారీగా హాజరైన మహిళలు


సభా వేదిక వద్ద డ్యాన్స్ చేస్తున్న మహిళలు

# సీఎం సభకు ఏర్పాట్లు

వడ్డేపల్లి, నవంబర్ 18 : శాంతినగర్‌లో ఆదివారం నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ రానున్న నేపథ్యంలో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రజలు, నాయకులకు ఇబ్బందులు తలెత్తకుండా అభ్యర్థి విజయుడు, మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణ, స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి పర్యవేక్షిస్తున్నారు. వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక స్థలాలు, సభాస్థలి వద్ద హెలిప్యాడ్‌ను సిద్ధం చేశారు. 25వేలకు పైగా కుర్చీలను సమకూర్చగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించనున్నారు. ఎమ్మెల్సీ చల్లా బలపర్చిన ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడిని గెలిపించాలని కోరుతూ ఏర్పాటు చేస్తున్న సభకు సీఎం వస్తున్నందున లక్షమందికి పైగా జనం సభకు వచ్చే అవకావమున్నందున ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, చల్లా, విజయుడికి సంబంధించిన భారీ ఫ్లెక్సీలను కడుతున్నారు. కార్యక్రమంలో నాయకులు భార్గవ్, శ్రీనివాసులుగౌడ్, రవిరెడ్డి, మహిపాల్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఉదయ్ తదితరులు ఉన్నారు.


సభాప్రాంగణంలో కొనసాగుతున్న పనులు

MBA/B.Ed
Seats are available with or without entrance
9866958815
9392639172
9866957188